www.dainamicnews.com

శుభోదయ

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్

CELL : 96523 03089

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 | వెల : 4/-



## ఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

బ్రిక్స్ ఢిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ

విభేదాలు పక్కనపెట్టి ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం తెలిపిన అరబ్ దేశాలు

భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు

డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం

# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

- ఢిల్లీలో ప్రారంభమైన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- అతిథులు అందరికీ స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది
- స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రాధాన్యతలు
- వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం



# పన్నుపై అపోహలొద్దు



- 20 శాతాన్ని సీఎం ఆమోదం మేరకు 10 శాతానికి తగ్గిస్తున్నాం
- 'క్యూర్'లో ఆస్తి పన్నుల పెంపుపై స్పష్టతనిచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు
- ఈ మేరకు బిల్లుకు సవరణ ప్రతిపాదించిన స్పీకర్.. ఆమోదించిన అసెంబ్లీ
- అపెక్స్ కౌన్సిల్‌కు మేయర్లనూ ఆహ్వానించాలని కోరిన బీజేపీ, ఎంఐఎం

హైదరాబాద్

కోర్ అర్బన్ రీజియన్‌లో పన్నులపై అపోహలు వద్దని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. ప్రతి ఏటా 20 శాతం ఆస్తి పన్నులు పెరుగుతాయనే విషయం వాస్తవం కాదన్నారు. పన్నులు ఎలా అంటే అలా పెంచడానికి వీల్లేదని, ప్రస్తుతం అమల్లో ఉన్న కంప్యూటేషన్ పద్ధతి ప్రకారమే పన్నులు పెరుగుతాయని, గరిష్టంగా 10 శాతానికి మించి పెరగవన్నారు. అది కూడా కేవలం 0.15 శాతం నివాస, 0.75 శాతం వాణిజ్య సముదాయాల మీద మాత్రమే పడుతుందని వివరించారు. శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు--2026 (క్యూర్)ను ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు చట్టం లక్ష్యాలను వివరించారు. క్యూర్ పరిధిలోని - మిగతా3లో



## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

- మోదీ సర్కార్‌కు కాంగ్రెస్ కీలక సూచనలు
- గ్లోబల్ సౌత్‌లో భారత్‌పై నమ్మకం పెంచాలన్న కాంగ్రెస్ ఇరాన్ విషయంలో ఉన్న అనుమానాలకు సమాధానం ఇవ్వాలన్న హస్తం పార్టీ
- సమ్మిట్ వివరాలపై మోదీ ప్రెజెంటేషన్ పెట్టాలని డిమాండ్
- ఇరాన్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిందే!
- యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి

# అన్ని సౌకర్యాలు అందిస్తాం

## భక్తితో గణనాథుడిని పూజిద్దాం

- గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఈ రివ్యూకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు హాజరు.
- గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలి
- ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి
- హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి
- ఏసమస్యలున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది



హైదరాబాద్

గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని - మిగతా3లో

# మేం కొత్తగా పెట్టిందేమీ లేదు

- అయితే ఉండకూడనివి కూడా 22ఏ జాబితాలో పద్దాయి
- అప్‌డేట్ కాని ధరణి కాపీనే మళ్లీ అప్‌లోడ్ చేయడంతోనే సమస్యలు
- తప్పు జరిగిన మాట వాస్తవం... కానీ సరిదిద్దుతున్నాం
- దొంగే పోలీస్‌ను దొంగా దొంగా అన్నట్టు బీఆర్ఎస్ వైఖరి
- ప్రజల ఆస్తులపై హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం
- ఏడాదిన్నరలోపే భూముల సర్వే చేస్తాం
- ధరణి ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లో భయంకర విషయాలు తేలాయి... అన్నీ 'సెట్'కు పంపాం



హైదరాబాద్

'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిషేధిత 22ఏ జాబితాలో పెట్టిన భూములేవీ లేవు. మేం అధికారంలోకి వచ్చాక ఈ జాబితాను కొత్తగా తయారు చేయలేదు. 1999లో ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌ను రిజిస్ట్రేషన్ చేసినప్పుడు ఈ జాబితా అవసరం వచ్చింది. అప్పటి నుంచి కొనసాగుతోంది. 2009లో కోర్టు ఆదేశానుసారం ఈ జాబితా తయారు చేశారు. 2009--15 వరకు ఈ జాబితాపై హైకోర్టులో రెండువేల కేసులు పడ్డాయి. ఆ సమయంలో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. 22ఏ జాబితా భూములను ఐదు కేటగిరీల్లో వర్గీకరించాలని చెప్పింది. కానీ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పని చేయలేదు. ఈ నేపథ్యంలో 2017--25 వరకు హైకోర్టులో 28,611 కేసులు పడ్డాయి. దీంతో 45 రోజుల్లో ఈ జాబితా - మిగతా3లో



## ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే


- ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల వ్యవస్థల్లో భారత్‌ది ఒకటి
- భారత ఎన్నికల ప్రక్రియపై సీఈసీ కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారు
- యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపు
- 18 ఏళ్ల పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత

# ఎప్పటిలోగా తొలగిస్తారో చెప్పాలి

- 22ఏ భూముల నుంచి ప్రజలకు ఎప్పుడు విముక్తి కల్పిస్తారు:హరీశ్‌రావు
- తప్పు జరిగిందని ఒప్పుకున్నారు.. క్షమాపణ చెప్పి గడువు ప్రకటించాలి
- తన కుటుంబంపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని నిలదీత
- 29 ఎకరాలు నావని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: ఎమ్మెల్యే పల్లా

హైదరాబాద్

రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన 22ఏ నిషేధిత భూముల సమస్యకు ప్రభుత్వం తక్షణ పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం రాత్రి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా బాధితులకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అబద్ధాల ప్రవాహం పారించారని ఆరోపించారు. తాను అడిగిన ఏ ప్రశ్నకూ మంత్రి సమాధానం చెప్పలేదన్నారు. డిసెంబర్ 3, 2025న - మిగతా3లో



# బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు 2026ను భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అధికారికంగా ప్రారంభించారు. సందర్భంగా మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా బాధ్యతలు తీసుకునేందుకు భారత్? సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని ప్రధాని ఉద్ఘాటించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ గవర్నెన్స్ మెరుగుపరచడానికి 10 సూత్రాలతో కూడిన ఒక సమగ్ర రోడ్‌మ్యాప్‌ను ప్రధాని మోదీ ప్రతిపాదించారు.

"మీ అందరికీ స్వాగతం పలకడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత అనేది ప్రజల కేంద్రంగా, మానవత్వమే మొదటి ప్రాధాన్యత అనే విధానంపై ఆధారపడి ఉంది. స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత మా ప్రధాన్యతలు. వీటితోపాటు బ్రిక్స్ సహకారాన్ని సామాన్య ప్రజలతో అనుసంధానించడంపై మేము ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఈ దార్శనికతను దృష్టిలో ఉంచుకొని, 350 కిపైగా సమావేశాలు నిర్వహించాం. సుమారు 30 నగరాల్లో మీ బృందాలకు స్వాగతం పలికే అ వకాశం మాకు లభించింది. బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ఇందులోని సభ్యదేశాల ప్రజలకు మనం భరోసా కల్పించాలి. పరస్పర సహకారంతో బ్రిక్స్ దేశాలు మరి అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా అంతర్జాతీయ సమస్యలకు మనం పరిష్కారం చూపించాల్సి ఉంది. మనం వేసే ప్రతి అడుగులో మానవాభివృద్ధే కాలం కావాలి. అంతేకాదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా సంస్కరణలు చేపట్టాలి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలను పరిష్కారం చూపించాలి. ఇందుకోసం మనం ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. అలాగే ఏఐ, సైబర్ స్పేస్?, బయోటెక్నాలజీ రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలి. అంతేకాదు గ్లోబల్ సౌత్ దేశాలకు దిశానిర్దేశం చేయాలి' అని మోదీ అన్నారు.



**బ్రిక్స్ ఎవరికీ వ్యతిరేకం కాదు!**

"మనం బ్రిక్స్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇదొక చారిత్రాత్మక మైలురాయి. మానవ జీవితంలో 20ఏళ్ల వయస్సు అనేది పరిణితి, బాధ్యతతో కూడిన ఒక కొత్త దశకు నాంది పలుకుతుంది. ఇది బాధ్యతలు, ఆకాంక్షలతో ముడిపడే, సామర్థ్యాలను కొత్త దిశను కనుగొనే దశ. నేడు బ్రిక్స్ కూడా సరిగ్గా ఇలాంటి పరిణితి చెందిన దశలోనే ఉంది. మనం ఒకరి దృక్పథాలను మరొకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. మన విధానం ఎవరికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలుపుకుపోవడమే మన లక్ష్యం. ఇప్పుడు బ్రిక్స్? దేశాల ఐక్యతను, ఏకాభిప్రాయాన్ని ప్రపంచ వేదికపై స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది."

**సంస్కరణలు చేపట్టాల్సిందే!**

రానున్న 20 ఏళ్ల కోసం ఒక సరికొత్త, ప్రతిష్ఠాత్మకమైన ఎజెండాను రూపొందించాలని ప్రధాని మోదీ బ్రిక్స్? దేశాలకు పిలుపునిచ్చారు. "బ్రిక్స్ అధ్యక్ష పదవి ఏటా మారుతున్నప్పటికీ, అది మన సంస్థాగత వేగానికి ఆటంకం కలగకూడదు. ఇందుకోసం మన ఒక ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థను (ట్రోయ్కా-తీశీఅఖి ఖతీతీఖఅస్త్రవఎవత్) ఏర్పాటు చేయాలి. దీని వల్ల ఫలితాలను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది. అలాగే ప్రతి నిర్ణయానికి సంబంధించిన నోడల్ పాయింట్, కాలపరిమితి, పని ఎంత వరకు వచ్చిందో రికార్డు చేయడానికి ఒక సురక్షితమైన రిపోజిటరీ (డిజిటల్ స్టోరేజ్)ని ఏర్పాటు చేయాలి" అని మోదీ అన్నారు.

**బ్రిక్స్ మరింత బలోపేతం**

"బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రపంచ సంస్కరణల కోసం మనం ఒక మార్గాన్ని కూడా సుగమం చేయాలి. ప్రస్తుత ప్రపంచ పాలనా విధానం (గ్లోబల్ గవర్నెన్స్) నిర్మాణం ఒక పిరమిడ్?లా ఉంది. అధికారం, నిర్ణయాధికారాలు కేవలం పైనున్న కొన్ని దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. కింది శ్రేణిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితమవుతున్నప్పటికీ, వాటిని మార్చగల శక్తి వాటికి లేదు. అందుకే ఈ పద్ధతి మారాలి. ఇందుకోసం సంస్కరణలు చేపట్టాలని" మోదీ పేర్కొన్నారు.

**ఉమ్మడి ప్రకటన**

కాగా, ఈ రోజు బ్రిక్స్ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి ప్రకటన చేయనున్నాయి. శనివారం జరిగిన సుదీర్ఘమైన చర్చల తర్వాత బ్రిక్స్ దేశాలు ఓ ఏకాభిప్రాయానికి వచ్చాయి. పలు వివాదాస్పద అంశాలపై భేదాభిప్రాయాలు వ్యక్తమయినప్పటికీ, భారత్? నిరంతర చర్చలు, సంప్రదింపుల ద్వారా సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ప్రాంతీయ, భౌగోళిక, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, వారంతా ఒకే వేదికపైకి వచ్చి ఈ ఉమ్మడి ప్రకటనకు అంగీకరించేలా చేయడంలో భారత్ విజయం సాధించింది.

# దిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించిన బ్రిక్స్ సదస్సు

సభ్యదేశాల ఆమోదంతో బ్రిక్స్ దిల్లీ డిక్లరేషన్‌ను శనివారం ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. భారత్ దైత్యం ఫలితంగా, విభేదాలు పక్కనపెట్టి దిల్లీ డిక్లరేషన్‌కు అరబ్ దేశాలైన ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా ఆమోదం తెలిపడం విశేషం. ఈ ప్రకటనకు ముందు జరిగిన చర్చలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎందుకంటే ప్రారంభంలో ఇరాన్, యూఏఈలు కఠిన వైఖరి అవలంభించాయి. బ్రిక్స్ అనేది పూర్తిగా ఏకాభిప్రాయంతో నడిచే కూటమి, కనుక ఏ ఒక్క సభ్యదేశం వ్యతిరేకించినా సరే ఉమ్మడి ప్రకటన నిలిచిపోతుంది. ఇలాంటి తరుణంలో భారత్ అద్భుతమైన దౌత్య విజయం సాధించింది. శనివారం జరిగిన బ్రిక్స్ కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ ఏకాభిప్రా యంతో ఒక జాయింట్ డిక్లరేషన్‌ను ఆమోదించాయి. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నప్పటికీ, తెరవెనుక జరిగిన వరుస చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టంభనకు తెరపడింది. దీనితో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఈ జాయింట్ డిక్లరేషన్ ఆమోదం పొందినట్లు తాజాగా అధికారికంగా ప్రకటించారు.

**పాత వ్యవస్థలు ఇక పనికిరావు!**

ఈ బ్రిక్స్ సదస్సు ప్రారంభ సెషన్ ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్?పింగ్?తో కరచాలనం చేస్తూ కనిపించారు. సదస్సు ముగింపు ఉపన్యాసంలో మోదీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మారుతున్న ప్రపంచాన్ని పాతపడిపోయిన వ్యవస్థలు నడపలేవు. నేటి చర్చల ద్వారా ఈ విషయం స్పష్టమైంది. ప్రాతినిధ్యం, స్పందన, నియమ నిబంధనల రూపకల్పనలో కచ్చితంగా సంస్కరణలు అవసరం. అలాగే భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధిలో, వాటి నియంత్రించే నిబంధన రూపకల్పనలో గ్లోబల్ సౌత్? దేశాలకు సమాన భాగస్వామ్యం ఉండాలని మేము నొక్కి చెప్పాము. నిర్ణయాలకు, వాటి ఫలితాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని- భాగస్వామ్యం, ఉమ్మడి కార్యాచరణ ద్వారా మాత్రమే పూడ్చగలం. ఈ రోజు ఆమోదించిన దిల్లీ డిక్లరేషన్? మన ఉమ్మడి సంకల్పానికి ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను ఆచరణాత్మక ఫలితాలుగా మార్చవలసిన బాధ్యత ఇప్పుడు మనందరిపైనై ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.

**డాలర్‌కు బదులుగా సొంత కరెన్సీలతో వాణిజ్యం**

వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

# ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానే

భారత ఎన్నిక వ్యవస్థపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని అన్నారు. ఓటర్ల జాబితాల తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ ధ్రువీకరణ జరుగుతోందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు నిరంతరం పరిశీలనలో భాగస్వాములవుతున్నారని, అందుకే ప్రపంచంలోనే అత్యంత పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో భారత్‌ది ఒకటని పేర్కొన్నారు. గుజరాత్ యూనివర్సిటీలోని అటల్ కలాం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు.



ఎన్నికల ప్రక్రియకు పునాది ఓటర్ల జాబితానేనని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని అన్నారు. లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు మరణించిన వారు, డూప్లికేట్ నమోదులు, విదేశీయుల పేర్లు వంటి అంశాలను గుర్తించాల్సి ఉంటుందని వివరించారు. అదే సమయంలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన ప్రతి భారతీయ పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు ఓటు హక్కు లభించిన వెంటనే వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియపై బీఎల్ఓలు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. బీఎల్ఓలు తమ ప్రాంతాల్లోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి నేరుగా వివరాలను సేకరించి, అవసరమైన సమాచారాన్ని ధ్రువీకరిస్తున్నారని తెలిపారు. తగిన పత్రాల సమర్పణ, వివరాల మ్యాపింగ్, అవసరమైన చోట విచారణ వంటి ప్రక్రియల ద్వారా ఓటర్ల జాబితాల కచ్చితత్వాన్ని పెంచుతున్నట్లు వివరించారు.

**ఈవీఎం, వీవీప్యాట్‌లపైనా ధ్రువీకరణ**

పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతను ఈవీఎం, వీవీప్యాట్ తనిఖీలు కీలకమని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్? పోలింగ్ నిర్వహించి యంత్రాల పనితీరును పరిశీలిస్తారని చెప్పారు. పోలింగ్ పూర్తైన తర్వాత ఈవీఎంల్లో నమోదైన ఫలితాలకు సంబంధించిన ప్రక్రియను కూడా అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలోనే పూర్తి చేస్తారని వివరించారు అవసరమైన పత్రాలపై వారి సమక్షంలో సంతకాలు తీసుకుంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలోనూ పలు దశల్లో ధ్రువీకరణ ఉంటుందని సీఈసీ వెల్లడించారు. ఈవీఎంలలో నమోదైన ఓట్ల సంఖ్యను ఫామ్-17సీలో పేర్కొన్న ఓట్ల వివరాలతో అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో సరిపోల్చుతారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశలో అభ్యర్థులు, వారి ప్రతినిధులకు పరిశీలించే అవకాశం ఉండటం వల్లే వ్యవస్థ పారదర్శకంగా కొనసాగుతోందని వివరించారు.

**ఓటర్ల జాబితాల స్వచ్ఛతకు ప్రత్యేక చర్యలు**

ఓటర్ల జాబితాల స్వచ్ఛత, కచ్చితత్వాన్ని కాపాడేందుకు ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపడుతోందని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు.

బీఎల్ఓలు తమకు సమయం దొరికినప్పుడల్లా సంబంధిత ప్రాంతంలోని ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. అర్హులైన యువ ఓటర్ల పేర్లను చేర్చేందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. దేశ ప్రజాస్వామ్యానికి ఇది అందించగల గొప్ప సేవల్లో ఒకటని అన్నారు.

**యువతకు 'ఈసీఐనెట్'పై అవగాహన**

అహ్మదాబాద్‌లో జరిగిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ అండ్ ఈసీఐనెట్' ఐదో ప్రాంతీయ సదస్సులోనూ సీఈసీ పాల్గొన్నారు. యువతలో ఎన్నికల అవగాహన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంపై ఈ సమావేశంలో చర్చించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తమ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రజలకు ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకునే విషయంలో సహకరించాలని జ్ఞానేశ్ కుమార్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు యువతలో ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో 12,283 కేసుల పరిష్కారం




**నల్లగొండ బ్యూరో, శుభోదయ దైనమిక్** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలతో నల్లగొండ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 14 బెంచిలను ఏర్పాటు చేశారు.లోక్‌అదాలత్‌లో 33 సివిల్, 2,813 క్రిమినల్, 68 మోటార్ వాహన ప్రమాద బీమా, 9,281 ట్రాఫిక్ చలాన్లు, 77 బ్యాంకు రికవరీ, 11 సైబర్ క్రైమ్ కేసులు కలిపి మొత్తం 12,283 కేసులు పరిష్కరించారు. ప్రమాద బీమా కేసుల్లో రూ.7.62 కోట్లు, బ్యాంకు రికవరీలో రూ.62.17 లక్షలు, ట్రాఫిక్ చలాన్లలో రూ.31.32 లక్షలు, సైబర్ క్రైమ్ కేసుల్లో రూ.1.17 లక్షలు రికవరీ చేశారు.కార్యక్రమంలో జిల్లా జడ్జి, డీఎల్ఎస్ఏ చైర్మన్ పి.వసంత్, కార్యదర్శి హిమబిందు గొల్ల, న్యాయమూర్తులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, కక్షిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మాజీ స్వీట్ షాప్ ప్రారంభం



**నేరేడుచర్ల,శుభోదయ దైనమిక్ వార్త** నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మాజీ స్వీట్ షాప్‌ను నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి, గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ, రాష్ట్ర ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించి, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. నూతనంగా స్వీట్ షాప్ ప్రారంభించిన యజమాని బ్రహ్మాజీకి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రాచకొండ రామ్మోహన్‌రావు, వీరబాబు, ఐఎన్‌టీయూసీ హుజూర్‌నగర్ అధ్యక్షుడు ముక్కంటి, చింతకాయల రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిక్స్‌లో భారత్ దౌత్య బలం చూపించాలి

బ్రిక్స్ వేదికగా భారత్ తన దౌత్య బలాన్ని మరోసారి చాటుకోవాలని కాంగ్రెస్ కోరింది. ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో భారత్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బ్రిక్స్ సదస్సు ప్రారంభమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పలు సూచనలు చేసింది. సంక్షోభ సమయాల్లో భారత్ నమ్మకమైన, నిర్మాణాత్మక భాగస్వామిగా నిలవాలని కాంగ్రెస్ విదేశీ వ్యవహారాల విభాగం చీఫ్ సల్మాన్ ఖుర్షీద్ అన్నారు. భారత్ గతంలో అంతర్జాతీయ వ్యవహారాల్లో ప్రత్యేకమైన దౌత్య స్థానం కలిగి ఉండేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇప్పుడు ఆ స్థానం, దౌత్యపరమైన ప్రభావాన్ని తిరిగి సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించింది. గ్లోబల్ సౌత్‌కు భారత్ గొంతుకగా ఉంటుందని చెప్పడం మాత్రమే కాకుండా అందుకు తగ్గట్టుగా చర్యలు కూడా ఉండాలని ఖుర్షీద్ అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ సభ్య దేశాల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయని కాంగ్రెస్ తెలిపింది. ముఖ్యంగా బ్రిక్స్ సభ్య దేశమైన ఇరాన్‌పై జరిగిన దాడుల విషయంలో భారత్ వైఖరిపై కొన్ని వర్గాల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొంది. ఆ అనుమానాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరింది. పశ్చిమాసియా యుద్ధంలో భారత్ దౌత్యపరమైన పాత్ర పరిమితంగా ఉందని విమర్శించింది. బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం తీసుకురావడంలో కూడా ప్రభుత్వం తగినంత ప్రయత్నం చేయలేదని ఆరోపించింది. అదే సమయంలో దౌత్యపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొన్న బ్రిక్స్ వ్యవస్థాపక సభ్య దేశం దక్షిణాఫ్రికాకు భారత్ నుంచి మరింత మద్దతు ఉండాల్సిందని పేర్కొంది.

**బ్లాక్ రాజకీయాలకు దూరంగా!**

ప్రస్తుత బ్రిక్స్ సదస్సును భారత్ దౌత్య నైపుణ్యాన్ని చూపించేందుకు ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ సూచించింది. సభ్య దేశాల మధ్య ఐక్యత పెంచాలి కానీ బ్రిక్స్‌ను మరో అంతర్జాతీయ బ్లాక్‌గా మార్చే రాజకీయాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. ప్రపంచ వ్యవస్థలో విభేదాలు పెరుగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ కోరింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారం, సరఫరా వ్యవస్థలు, అనుసంధానం వంటి అంశాల్లో భారత్ ముందుండాలని సూచించింది. భారత్ తన ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు న్యాయమైన ప్రపంచ వ్యవస్థ కోసం పనిచేసే దేశాలకు నమ్మకమైన భాగస్వామిగా ఉండాలని కాంగ్రెస్ తెలిపింది. గ్లోబల్ సౌత్, గ్లోబల్ నార్త్ మధ్య భారత్ ఒక విశ్వసనీయమైన వారధిగా వ్యవహరించాలని పేర్కొంది. బ్రిక్స్ దేశాలు ప్రపంచ వస్తు వాణిజ్యంలో 19.6 శాతం వాటా కలిగి ఉన్నాయని ఖుర్షీద్ తెలిపారు. అయితే బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్య సంబంధాలు సమతూకంగా లేవని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ ఉపయోగించుకోవాలని సూచించారు. భారత వస్తువులు, సేవలకు మరింత మార్కెట్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఇతర దేశాల్లో భారత కంపెనీలు ఎదుర్కొంటున్న వాణిజ్య అడ్డంకులను తగ్గించాలని పేర్కొంది. అదే సమయంలో భారత సంస్థలకు పోటీ చేసేందుకు న్యాయమైన, స్పష్టమైన అవకాశాలు కల్పించాలని సూచించింది. బ్రిక్స్ పే వ్యవస్థపై జరుగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ స్వాగతించింది. సరఫరా వ్యవస్థలు, అనుసంధానంపై కూడా సభ్య దేశాల మధ్య ఒప్పందాలు కుదరాలని కోరింది. 2014లో ఏర్పాటు చేసిన కాంటింజెంట్ రిజర్వ్ అరేంజ్‌మెంట్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సూచించింది. ఇందులో భారత్ 18 బిలియన్ డాలర్ల నిధులకు హామీ ఇచ్చిందని ఖుర్షీద్ గుర్తు చేశారు.

**ఐరాసలో శాశ్వత సభ్యత్వం**

భారత్ దీర్ఘకాలంగా కోరుతున్న ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి బ్రిక్స్ దేశాల మద్దతు పొందేందుకు ప్రయత్నించాలని కాంగ్రెస్ తెలిపింది. 2021లో భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో తీసుకున్న నిర్ణయాల ముందుకు వెళ్లేలా చూడాలని కోరింది. అంతేకాదు బ్రిక్స్ సదస్సులో ఏం చర్చించారు? ఏ నిర్ణయాలు తీసుకున్నారు? అనే విషయాలను దేశ ప్రజలకు వివరించేందుకు ప్రధాని మోదీ ప్రెస్‌మీట్ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గతంలో జవహర్‌లాల్

# సీతారాం ఏచూరి ప్రపంచ మేధావి: పల్లె వెంకటరెడ్డి పట్టణ కార్యదర్శి

**శుభోదయ దైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** సీతారాం ఏచూరి కమ్యూనిస్టు మార్క్సిస్ట్ మహానేత,ఆయన ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. హుజూర్నగర్ లోని అమరవీరుల భవన్ లో ఏచూరి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఏచూరి సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి చిన్నతనం నుండే అణగారిన వర్గాల బాధలను అర్థం చేసుకొని, పేదల కోసం ఎర్రజెండా చేతబట్టి విద్యార్థి దశ నుండి విద్యార్థి నాయకుడిగా, పార్టీ అగ్రనేతగా ఎదిగి ఈ దేశంలో ఎందరో నేతలకు ఆదర్శంగా నిలిచారన్నాడు. రాజ్యసభ సభ్యుడుగా సభలో అనేక విషయాలు లేవనెత్తిన గొప్ప నాయకుడన్నారు. అధికార పార్టీ ప్రవేశపెట్టిన డాక్యుమెంట్లకు సవరణలు చేయించిన ఘనత ఆయనదన్నారు. ఆయన ప్రపంచంలో అనేక కమ్యూనిస్టు దేశాల్లో పర్యటించి ప్రపంచ కమ్యూనిస్టుల ఐక్యతకు దారి చూపిన నాయకుడన్నారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,



పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, చిన్న వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాశం వెంకటనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు తురక వెంకన్న, కమిటీ సభ్యులు రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య, పాశం వీరబాబు, నకినబోయిన శంబయ్య, ముసిని శంభయ్య చింతకాయల పర్వతాలు, పంగ వెంకటి, దుగ్గి వేణు, ఇంటి తిరపయ్య,ఇందిరాల నరసయ్య,ఇందిరాల శ్రీను, వట్టికూటి విజయ్, గోవిందు, వెంకన్న, తురక విజయ్, బుద్ధి ప్రియాంక, బత్తిని అక్కమ్మ, శీలం సావిత్రి, కాళంగి మిన్నమ్మ, దాసరి సుభద్ర, చింతకాయల గురవమ్మ, బుద్ధి రమేష్, పంగా లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

# శ్రీదేవి శ్రీ భూదేవి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

### ముఖ్యఅతిథిగా జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరు

**శికారంపూడిరి, సెప్టెంబర్ 12:** శుభోదయ డైనమిక్ వార్త శ్రీ శ్రీదేవి భూదేవి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా శ్రీ పలిశెట్టి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ప్రముఖులు, దేవస్థాన అధికారులు, అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి ఆశీస్సులతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నూతన చైర్మన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధి, ఆలయ పవిత్రత పరిరక్షణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అందరి సహకారంతో దేవస్థానం ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.



అనంతరం ముఖ్యఅతిథి జూలకంటి బ్రహ్మారెడ్డి నూతన చైర్మన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నూతన చైర్మన్‌ను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి, పంగులూరి పుల్లయ్య. పంగులూరి అంజయ్య. చప్పిడి రాము. బొల్లినేడి శ్రీనివాసరావు .కారంపూడి మండల అధ్యక్షులు గొల్ల సురేష్ . కాపు నాయకులు తోట నరసింహారావు జక్కా వీరయ్య. జక్క నరసింహారావు. పలిశెట్టి రాఘవ. పలిశెట్టి కొండ .పెనుగొండ రాంబ్రహ్మం .చింతపల్లి రామ్మూర్తి. పలిశెట్టి హనుమంతరావు .బొమ్మిన శ్రీనివాసరావు. మిర్యాల వెంకటేశ్వర్లు. మరియు తెలుగుదేశం నాయకులు




నాగవరపు రామకృష్ణ. కటికల బాలకృష్ణ .మస్తాన్ జానీ .ఎస్వీఆర్ కృష్ణ .కర్నాటి మహేష్ .పూర్ణచంద్రరావు. దేవస్థాన అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.


# సీతారాం ఏచూరి ప్రపంచ మేధావి : పల్లె వెంకటరెడ్డి పట్టణ కార్యదర్శి

**శుభోదయ దైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** సీతారాం ఏచూరి కమ్యూనిస్టు మార్క్సిస్ట్ మహానేత,ఆయన ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. హుజూర్నగర్ లోని అమరవీరుల భవన్ లో ఏచూరి రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఏచూరి సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి చిన్నతనం నుండే అణగారిన వర్గాల బాధలను అర్థం చేసుకొని, పేదల కోసం ఎర్రజెండా చేతబట్టి విద్యార్థి దశ నుండి విద్యార్థి నాయకుడిగా, పార్టీ అగ్రనేతగా ఎదిగి ఈ దేశంలో ఎందరో నేతలకు ఆదర్శంగా నిలిచారన్నాడు. రాజ్యసభ సభ్యుడుగా సభలో అనేక విషయాలు లేవనెత్తిన గొప్ప నాయకుడన్నారు. అధికార పార్టీ ప్రవేశపెట్టిన డాక్యుమెంట్లకు సవరణలు చేయించిన ఘనత ఆయనదన్నారు. ఆయన ప్రపంచంలో అనేక కమ్యూనిస్టు దేశాల్లో పర్యటించి ప్రపంచ కమ్యూనిస్టుల ఐక్యతకు దారి చూపిన నాయకుడన్నారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,





పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, చిన్న వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాశం వెంకటనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు తురక వెంకన్న, కమిటీ సభ్యులు రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య, పాశం వీరబాబు, నకినబోయిన శంబయ్య, ముసిని శంభయ్య చింతకాయల పర్వతాలు, పంగ వెంకటి, దుగ్గి వేణు, ఇంటి తిరపయ్య,ఇందిరాల నరసయ్య,ఇందిరాల శ్రీను, వట్టికూటి విజయ్, గోవిందు, వెంకన్న, తురక విజయ్, బుద్ధి ప్రియాంక, బత్తిని అక్కమ్మ, శీలం సావిత్రి, కాళంగి మిన్నమ్మ, దాసరి సుభద్ర, చింతకాయల గురవమ్మ, బుద్ధి రమేష్, పంగా లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.



# రామాపురం అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎంసీ సమావేశం

**నేరేడుచర్ల,శుభోదయ దైనమిక్**

రామాపురం--1, 2 అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం ఏఎల్ఎంసీ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా 7వ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్ హాజరయ్యారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఇంచార్జి టీచర్ శాంతి, బీఎల్ఓలు, గ్రామస్థులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో వరుణయాగం



**శుభోదయం దైనమిక్ న్యూస్, సెప్టెంబర్ 12, సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శబరినగర్ శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం వరుణయాగాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తాంత్రిక్ జ్ఞానసాయి శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ లోక కళ్యాణార్థం వర్షాలు కురువాలని పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతూ 1008 కళశాలతో శతఘటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వరుణయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలినివో ప్రభావంతో వర్షాలు రావడం లేదని మనం చేయాల్సిందల్లా దైవంపై భారం వేయడమే అన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు కురువాలని వరుణయాగం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్, చిలుముల సునీల్ రెడ్డి, వీరన్ననాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, గొట్టెముక్కల శ్రీనివాస్ రెడ్డి, మనసాని రామ్మూర్తి, చల్లా లక్ష్మీకాంత్, వేమిశెట్టి మధు, తోట రాజగోపాల్, భూపతి శ్రీనివాస్, అర్చకులు కోటేశ్వరశర్మ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్యుడి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం



**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతే** సెప్టెంబర్ 12 మోతే: మండలంలోని లాల్ తండా గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ధారావత్ నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి తోటి గ్రామీణ వైద్యుల కమిటీ అండగా నిలిచింది. శనివారం కమిటీ సభ్యులందరూ కలిసి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, విషాద సమయంలో వారికి అండగా ఉంటామని తెలిపారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారుడు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు అనంతుల రవి, ప్రధాన కార్యదర్శి ఉపేంద్రాచారి, మైసయ్య, శ్రీశైలం. చాంద్ పాషా.తదితర ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

# పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చెయ్యండి



**శుభోదయ దైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో వర్తక సంఘం కార్యాలయం వద్ద ఆదివారం జరగనున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చేయాలని హుజూర్నగర్ ఎలక్ట్రానిక్ మీడియా తెలిపింది. శనివారం హుజూర్నగర్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం శక్తి న్యూస్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అన్ని న్యూస్ చానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ యూనియన్లకు అతీతంగా కలసి పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రేపు వర్తక సంఘం కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల కు నిర్వహిస్తున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దొంతగాని రాజా రమేష్, బోజనపల్లి నాగేశ్వర రావు, త్రిపురం రమేష్ రెడ్డి, పొట్ట లక్ష్మణ్, పాలెల్లి నరేష్, తండు వెంకన్న గౌడ్, తండు నరేష్, లింగం మధు, యరబోలు వెంకట్ రెడ్డి,ఆతుకూరి వెంకటేష్, కాంపాటి సందీప్, రుద్రపంగు శ్యామ్, కొమ్ము మహేష్, పలిశెట్టి నరసింహ నాయుడు, నారప రెడ్డి, వెచ్చ సందీప్, అంజన్న గౌడ్ తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు...

# సైదా హుస్సేన్ కుటుంబ సభ్యులు పరామర్శించిన కీసర సంతోష్ రెడ్డి

**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతే** సెప్టెంబర్ 12 మోతే మండలం నామవరం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన స్వర్గీయ షేక్ సైదా హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దైదశ్రవణ్. మాజీ ఎంపీటీసీ చౌని శ్రీను. రాఘవపురం ఎక్స్ రోడ్ సర్పంచ్ కోల లింగయ్య గౌడ్. మాజీ సర్పంచ్ మట్టి పెల్లి వెంకన్న రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కారింగుల లింగమూర్తి గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్. బట్టి పెల్లి సైదులు. కోల రవి. వార్డు మెంబర్స్ గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## జనాలదిన్నలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ




**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** మండలంలోని జనాలదిన్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇంజమూరి మల్లయ్య మాదిగ, ఎడవల్లి చంద్రయ్య మాదిగ పాల్గొన్నారు.గ్రామ అధ్యక్షుడిగా లంకెపల్లి ముత్తయ్య, అధికార ప్రతినిధిగా పోలే వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా తక్కెళ్ల సందీప్తో పాటు ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

### నీటి వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత: ఎస్పీ కె. నరసింహ

**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు.మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాలు నీటి వనరులను కలుషితం చేసే అవకాశం ఉందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు పర్యావరణహితంగా ఉత్సవాలు నిర్వహించి, నిమజ్జన సమయంలో నీటి వనరుల పరిశుభ్రతను కాపాడాలని కోరారు.మట్టి గణపతిని పూజిద్దాం--పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్పీ కోరారు.


## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**నల్గొండ బ్యూరో, శుభోదయ డైనమిక్** గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణంలో చేపట్టిన ఏర్పాట్లను డీఎస్పీ శివరాం రెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జన మార్గం, ట్రాఫిక్, విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక, బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించాలని కోరారు.

## ఓటర్ల నమోదుకు సద్వినియోగం చేసుకోండి

### అడిషనల్ కలెక్టర్ బి. హరి సింగ్



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బి. హరి సింగ్ సూచించారు. కొత్తగా ఓటరు కార్డు కోసం సమీప పోలింగ్ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎల్వోలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.నూతన్కల్, మద్దిరాల, తుంగతుర్తి, నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాల్లో ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువీకరణ పత్రాలతో బీఎల్వోలను సంప్రదించి క్లారిటీ పొందాలని సూచించారు. పత్రాల పరిశీలన అనంతరం అవసరమైన సహకారం అందిస్తారని తెలిపారు.

## కేజీబీవీలో పోషకాహార అవగాహన



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** కేజీబీవీలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో--బేటీ పడావో'లో భాగంగా శనివారం పోషకాహార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ మాట్లాడుతూ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని, రక్తహీనత నివారణకు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ చైతన్య, జెండర్ స్పెషలిస్ట్ రేవతి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాచం ఫౌండేషన్ రెండు తెలుగు రాష్ట్రాల దౌల్తాబాద్ మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ కు పురస్కారం



**సిద్దిపేట జిల్లా గజ్వెల్ శుభోదయ డైనమిక్** హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హోటల్ లో జరిగిన గురు పూజోత్సవం సందర్భంగా కాచశీ ఫౌండేషన్,ఎ3 న్యూస్ ఛానెల్,విశ్వంభర దిన పత్రిక సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుండి దౌల్తాబాద్ మోడల్ స్కూల్ లోని తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ ను ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో విశిష్ట సేవలు, విద్యార్థులలో భాషాభివృద్ధిని పెంపొందిస్తూ , సాహిత్యాభిరుచిని కలిగిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మతను వెలికి తీస్తూ, విద్యార్థుల్లో పద్య పఠన అభిరుచిని కలిగిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న నరేందర్ ను రాష్ట్ర స్థాయి లో ఎంపిక చేసి ఈ అవార్డ్ ను బహూకరించారు. ఫౌండేషన్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సభ



**కోదాడ శుభోదయ డైనమిక్ వార్త సెప్టెంబర్ 12** కోదాడ లో సుందరయ్య భవనంలో జరిగిన కామ్రేడ్ సీతారాం ఎచూరి ద్వితీయ వర్ధంతి సభలో మాట్లాడుతున్నా ములకలపల్లి రాములు పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే వెంకటనారాయణ సిపిఎం సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య అలసగాని బ్రహ్మయ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయి శ్రీను తదితరులు అని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

## మట్టి గణపతులే పర్యావరణ హితం

### ఎకో క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**నేరేడుచర్ల,శుభోదయ డైనమిక్** పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో వినాయక చతుర్థి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యావరణానికి, జలచరాలకు హాని కలగకుండా పూజల్లో పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని విద్యార్థులు సూచించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న వారికి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ, పర్యావరణహితమే పరమధర్మంగా భావిస్తూ ఎకో క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా పండుగలను జరుపుకోవాలని కోరారు.క్లబ్ మెంటర్ పీడీ ఎం. యాదగిరి మాట్లాడుతూ గణపతి పూజలో ప్రకృతి పూజ కూడా ఇమిడి ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అక్షర దీపిక, సహజ, శృతి హాసిని, సాధ్య, జైనాబ్, సానియా, మాధురి, గీతిక, సాత్విక్, జగన్, భాను, మహేందర్, ఇర్ఫాన్, గణేష్, రాహుల్, ఉపాధ్యాయులు వై. జానయ్య, రషీద్ ఖాన్, పి. శ్రీను, ఆర్పితో పాటు స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున సాధారణ ప్రసవం




**నేరేడుచర్ల,"శుభోదయ డైనమిక్** నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో వైద్య సిబ్బంది సురక్షితంగా సాధారణ ప్రసవం నిర్వహించారు. ప్రసవ వేదనతో వచ్చిన గర్భిణిని వైద్యాధికారి డా. పున్న నాగిని పరిశీలించి, సిబ్బంది సహకారంతో ప్రసవ ప్రక్రియను పర్యవేక్షించారు.తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. పీహెచ్సీలో 24 గంటల ప్రసూతి సేవలు అందిస్తున్నామని, గర్భిణులకు ఎల్లప్పుడూ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అత్యవసర సమయంలోనూ వైద్య సేవలు అందించిన డా. పున్న నాగిని బృందాన్ని కుటుంబ సభ్యులు అభినందించారు.ఈ సేవల్లో ్హెచ్వీ భూలక్ష్మి, ఆయా జ్యోతి పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ కోసం పిడికిలెత్తిన విద్యార్థి లోకం..




**శుభోదయ డైనమిక్ న్యూస్, సెప్టెంబర్ 12, సూర్యాపేట** : బుల్లెట్ ట్రైన్ సౌకర్యం ఉన్న చోట విద్యా వైద్య వ్యవస్థ తోపాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని సూర్యాపేట కు ఇచ్చిన బుల్లెట్ ట్రైన్ కాపాడుకునేందుకు ఉద్యమం కొనసాగిస్తామంటూ పూర్వ విద్యార్థులు పట్టణంలో ర్యాలీగా కదం తొక్కారు. శనివారం బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో భాగంగా 30వ రోజు అమ్ ఆద్మీ పార్టీ నాయకులు దీక్షలో పాల్గొనగా వారికి సిటీ టాలెంట్ స్కూలు పూర్వ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ చదువుకునేందుకు దూర ప్రాంతం వెళ్లాలంటే విద్యా బోధన కంటే ప్రయాణాలే కష్టంగా మారుతున్నాయని అదే బుల్లెట్ ట్రైన్ సౌకర్యం ఉన్నట్లయితే గంటల వ్యవధిలోనే ప్రధాన నగరాలకు వెళ్లి చదువుని అభ్యసించి ఉద్యోగాలు కొనసాగించుకోవచ్చని వారు తెలిపారు. దీక్షను ఉద్దేశించి మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, సిపిఎం జిల్లా కార్యదర్శి పళ్ళ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ ఉద్యమంలో యువత విద్యార్థులు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి చేతులకు బుల్లెట్ ట్రైన్ ఉద్యమం చేరితే ప్రభుత్వాలు దిగిరావలసిందేనని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కొత్తబస్టాండు నుండి దీక్ష సుబ్ర వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. దీక్షలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఇందారపు రాజ మల్లయ్య, తన్నీరు వెంకన్న, అంజయ్య, శ్రీనివాస్, రుక్మంబర బాబు గౌడ్, వెలుగు వనిత, శోభారాణి, రవీందర్ నాయక్ లు పాల్గొనగా సంగీభవంగా ధర్మార్జున్, జర్నలిస్టు భూపతి రాములు,సిటీ టాలెంట్ స్కూల్ కార్స్పండెంట్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీధర్, చల్లమల్ల నరసింహ,మట్టపల్లి సైదులు, నాగయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

### మండపాల నిర్వాహకులతో పోలీసుల సమన్వయ సమావేశం




**మెదక్, శుభోదయ డైనమిక్** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ కోరారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.మండపాలను పోలీసు వెబ్సైట్లో నమోదు చేసుకుని అనుమతి పొందాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలూ వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఉత్సవాల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు, నిరంతర పెట్రోలింగ్ చేపడతామని తెలిపారు.

## ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో మెగా జాబు వేలకు మోతే ప్రజలు తలరి రావాలి కీసర సంతోష్ రెడ్డి




**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే సెప్టెంబర్ 12** మోతే మండలం ఈ నెల 19 తారీఖున శనివారం రోజు కోదాడ నియోజకవర్గం యువతకు ఉద్యోగ అవకాశాలు ఉజ్వల భవిష్యత్తు కల్పించడమే లక్ష్యంగా మన ప్రియతమ నాయకులు మంత్రివర్యులు కెప్టెన్ నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ మెగా జాబ్ వేల నిర్వహించుచున్నారు 200 నుండి 260 కంపెనీలు ఏర్పాటు చేశారు కావున మోతే మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నుండి గ్రామ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షుడు ముఖ్య నాయకులు బాధ్యతగా తీసుకొని అర్హత కలిగిన నిరుద్యోగులకు విద్యార్థులకు తెలియజేసి ఉన్నంతమైన భవిష్యత్తుకు నాంది పలికేలా కృషి చేయాలని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి తెలియజేశారు

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA